# నా గొడవ

—రచన: శివల జగన్నాధరావు

“ఎవరు?....ఎవరది? పాల వాడా? రా బాబూ. రా! తెల్లారిందంటావా?....అల్లా చూస్తావేం, గుడ్లు వెళ్ళబెట్టి? అవునూ....ఏడు గంటలకా, పాలు తేవటం? నీళ్ళు కలిపి పొయ్యడంవే చాల్చాలు....ఆ నీళ్ళు కూడా బాగా పొద్దెక్కి పోతే గాని గొంతులో పడవు! డబ్బుల్లో మేం ఏం కలుపుతున్నామోయ్?....ఆయినా నాలాంటి పెద్దదాన్ని బాధ పెట్టడం నీకు మంచిది కాదు సుమా! వెళ్ళు! వెళ్ళు! నేనింకా అంట్లు తోముకోవాలి....వెధవ కల్తీ! పాలల్లో కల్తీ! మందుల్లో కల్తీ! బియ్యంలో కల్తీ. నెయ్యి, నూనెల్లో కల్తీ. మనుషుల్లో కల్తీ! కల్తీ వెధవ ప్రపంచం అయిపోయింది. రామ రామ!! ఇదిగో! అబ్బీ! చూడు! ఆ రిక్షా ఏదో మనింటి దగ్గరే ఆగినట్టుంది. అవునా?... సరి! ప్రొద్దున్నే ఎవరో దయచేసే రన్న మాట! ఈ జంక్షన్‌లో ఆ మహాను భావుడు కొంప కట్టడం కాదుగాని....వూళ్ళోకి వొచ్చిన చుట్టాలంతా తిన్నగా ఇక్కడికే తయారు! ఇది సత్రవనో. హోటలనో. లాడ్జింగనో వాళ్ళ వుద్దేశం! మునుపటి రోజులా...మందలికి మందలుగ మేవడానికి? అర్ధణాకి వీశ కూర – పావలా పరక్కి శేరు బియ్యం వొచ్చిన టయిం అది! ఆ దశలో—తిరణాళ్ళలో జనంలా–ఎంత మంది చేరినా పెట్టడానికి దమ్ము వుండేది. ఇప్పుడలా పెడితే చిప్ప పట్టుకు కూచోవాలి! అయినా వాళ్ళకి బుద్ధీ, సిగ్గూ వుండాలిగాని ఎలా చెబుతాం రావొద్దని? అదిగో! రిక్షా దిగి, సూట్‌కేసు పట్టుకుని తిన్నగా వచ్చేస్తున్నాడెవరు చెప్మా?.... రావుళ్ళా లేడూ? ఏమిటో! ఈ వెధవ కళ్ళు మునుపట్లా సరిగ్గా కనిపించి చావకండా వున్నాయి....దగ్గరగా వొస్తే.... అవును! రాముడే! వీడా! పాపం. చాన్నాళ్ళకి కనిపించేడు కుర్ర గాడిద!

“అక్కయ్యా... బావున్నావా?”


“మనిషిని చూస్తూ అట్లా అడగడం బావోలేదురా, అబ్బీ, చూస్తున్నావు గదూ, ఈ అవతారాన్ని.”

“అవునిదేమిటిలా అయిపోయేవక్కయ్యా?”

"అయిపోతానా. నీలాగేఁవిటి? ఇంకెలాగయినా అయిపోతాను. నువ్వు మళ్ళా వొస్తే నన్ను చూస్తావో! చూడవో!"

"అదేమ్మాటక్కయ్యా. తప్పకుండా చూస్తాను. నీకేమిటి? మహారాణివి. హాయిగా లంకంత ఇల్లు. బోలెడాస్థి, నలుగురు కొడుకులు. అంతా అంది వచ్చేశారా.. బావ లేడన్న చింతొక్కటి తప్ప నీకేం కష్టం వుందే?"

"అన్నా ...అలాగే అను. నువ్వేమిటలే అంతా అదే మాట. ఈ కొంపొకటి కనిపిస్తోంది—గుడ్డి కన్నుని అద్దాలు దాచినట్టు—నా ప్రారబ్ధాన్ని దాస్తూను. ఈ లంకవి కావలా కాస్తూ లంఖిణీలా నేను ఒక్కత్తినీ వున్నాను. ఆ బల్ల వంట గది దగ్గర ఇలా వేసుక్కూచో! కుంపటి ముట్టిస్తాను. ఆ గిన్నెలెలా పడున్నాయో చూసేవా? అంట్లు కూడా నేనే తోఁవుకు చావాలి! ఎవత్తిని పెట్టుకున్నా పదిరోజులు నిండా చెయ్యదు. ఏఁవిటో! రాక. రాక యింటి కొస్తే ఈ పురాణం అంతా ఏఁవిటనుకుంటావేమో! ఏం చెయ్యను? మనసులో బాధ కనిపించిన వాళ్ళతో చెప్పుకుంటే నా క్కొంచెం వుపశమనంగా వుంటుంది. నీకు తెలీదారేయ్! ఈ వూరి పనిమనుషుల సంగతి. వాళ్ళడిగినంత డబ్బూ ఇచ్చెయ్యాలి. మనకి చేసే పనిని



మాత్రం కొలుస్తారు. అయిదు రూపా యలూ ఖరాఖండిగా అక్కడ పెట్టమంటే అలాగే ఒప్పుకున్నానా.. గిన్నెలుఒక్కటి తోమి వెళ్ళిపోయేది. ఇల్లూ వాకిలీ అన్నాక శుభ్రంగా వుండాల్నా? వూడ్చి పెట్టవే అంటే అందుకు వేరే డబ్బివ్వాలట! మొన్నటికి మొన్న—రెండు చీరెలు పుతికి పెట్టవే' అన్నాను. ఆ యింతా నా చెవులు పడేట్టు గ(య్యి మంది. వీళ్ళతో వేగడానికి బలం, ఆయుర్దాయం రెండూ మనం పెంచుకోవాలనుకో! దాంతో నేను ఘర్షణ పడుతుంటె. పక్కింటి గుంట—కరివే పాకు కొచ్చిందిలే . అదంటుందీ! నే నటా. అయిదు రూపాయిలిచ్చి అరవయి రూపాయల చాకిరీ చేయించుకుంటానుట! నాకీ వయసులో కాపీనం మరీ హెచ్చి పోతోందిట! దాన్నోరు నొక్కకు పోను! ఆ పేలుడు చూడు! కలికాలం గుంటలు. బొత్తిగా పెద్దంతరం చిన్నంతరం లేదు.

మేం మా కాలంలో ఇలాగే రిపరిప లాడి పొయ్యే వాళ్ళ(వా?

"కరివేపాకూ లేదు. గాడిద గుడ్డూ లేదు. దొబ్బి" మన్నాను. కిచకిచ నవ్వుతూ "కోడళ్ళని తెచ్చేసుకోండి మామ్మగారూ! అన్ని పన్లూ చేసిపెడతారు. ఎందుకష్టపడ తారంటూ" వెళ్ళిపోయింది. ప్రతీ వెధవా యిలకీ చులకనయి పోయేననుకో! . . ఏ(విటే? నువ్వూ అలాగే సలహా ఇస్తు న్నావా! అడ్డమైన ఆడదీ నా కోడలయి పోతుంచి(టా. అప్పుమ్? వాళ్ళెవరో తలకి మాసిన వాళ్ళని కట్టుకుంటె వాళ్ళు నా కోడళ్ళయి పోతార(టా? నన్నడిగేరా? ఇంత ఇల్లుంది. వాకిలుంది. వాకిటినిండా పందిరేసి పెళ్ళి చెయ్యనూ? నా పునికే మర్చిపోయి—తాళి కట్టేశాక—తందనా లన్నీ అయ్యాక వో పుత్తరమ్ముక్కట! ఇంటికొచ్చిన చుట్టం ముందరే భోజనం కానిచ్చి. చివర 'భోంచేసేవా?' అనడిగి - 'తింటానంటే వొండుతా వందొట ఓ ఇల్లాలు! నే(నమ్మంటే వస్తార్ట, నా అను మతి కోసం ఎదురు చూస్తున్నట్టు నా మాటకి విలువ ఇచ్చేడ్సినట్టు. అంతా వేషాలు! నటన! నేను వాళ్ళ దృష్టిలో గుడ్డి గవ్వ అయినప్పుడు ...ఒ రే య్! రా(వుడూ, నువ్వు చెప్పు... వాళ్ళన్నేనెం దుకు పిలిచి మంగళారతి పట్టా(లా?

నువ్వు ఏం అనొరేయ్! వాళ్ళు బ్రహ్మ కడుపున పుట్టనీ! నా ఆత్మ వొప్పని పని ఏదీ నేన్చెయ్యనంతే! ఏ(విటోః నా కెవ రెవరు చెప్పారీ సంగతి?.....చెప్పా చెయ్య కండా వాళ్ళే వచ్చేరులే. గోవిందుడూ, ఆ నెరజాణా టింగు టింగుమంటూ ఇద్దరు బొమ్మల్ని పట్టుకుని దిగారులే హుఁ! వొటేలుకి వొస్తే ఏం జేస్తారు? ఓ గది అడిగి తీసుకుని వుంటారు. వున్నారు. కేరేజీ తెచ్చుకు తిన్నారు. వూరంతా షికార్లు కొట్టేరు. ఈ లోపల అది కొంత గొడవ చేసిందనుకో! ఏం లేదు. . ఆవిడ గారిని చుట్టుప్రక్కలంతా "ఫలానా ఆవిడ కోడలు పిల్లవేనా?" అని అడిగేరట. మీ

పెళ్ళి ఎక్కడ జరిగిందని, పెళ్ళికి మీ అత్తగారెందుకు వెళ్ళలేదని. ఆవిడికి మీ పెళ్ళి ఇష్టం లేదా?—అని అడిగేరట. ఈ అపరంజికి పాపం సిగ్గుతో వొళ్ళు చచ్చి పోయిందిట. 'నన్నంతా ఇలా అంటున్నా' రంటూ రాగాలు పెట్టింది.

"ఈ నాటకాలాడే మా వాణ్ణి వల్లో వేసుకున్నావు! నన్ను మాత్రం బురిడీలు కొట్టించలేవు సుమీ!

నీ లాంటి నెరజాణల్ని ఈ బుర్ర మీద వెంట్రుకలంత మందిని చూసేను—అన్చె ప్పేను.

ఇదిగోరా, తమ్ముడూ నీకుస్నానం, పానం ఏదీ చూడకండానే కబుర్లతోకడుపు నింపేస్తున్నానని అనుకుంటావేమో! ఆ బట్టలు విడిచీ ..ఇల్లారా! ఈ నూతి నీళ్ళే మేం వాడతాం. స్నానానికీ, త్రాగడానికీను ఓ పిసరు వుప్పగా వుంటాయనుకో. కొళాయి వీధిలో వున్నాది గాని—పెద్ద ముండని . .ఎలా వెళ్ళితేను? నీళ్ళు మనుషుల్ని పెట్టి పోయించుకోవడం నాకు కిట్ట దబ్బాయి! మనం వాడుకునేవి అడ్డమయిన వాళ్ళూ ముట్టుకోవడం నా కిష్టం వుండదు. ఏఁవిటంటావ్? ఇంత నీరసంగా వున్న ప్పుడు హాస్పిటలుకి వెళ్ళకూడదా అంటావా?

ఆ వూసు మాత్రం నా దగ్గర ఎత్త కబ్బాయీ అక్కడేం దొరుకుతుందిరా? ప్రతీవాళ్ళూ మూడు ముస్తాబులయి, రిక్షాలు కట్టించుకుని. ఆసుపత్రాసుపత్రంటూ పరి గెడతారు ...ఆయింతా వాళ్ళు పోసేవి రంగు నీళ్ళే కదూ? ఇండీసన్లో మందే పోసి పొడుస్తున్నాడో, నీళ్ళేపోసి పొడు స్తున్నాడో నువ్వు చూసేవా? నేను చూసేనా? అసలీ మధ్యన కొయితమ్ముక్కలే రాసిచ్చి పొమ్మంటున్నార్లే!. ..ఎందుకురా అంత నవ్వూ? నా కబుర్లు వెర్రిగా వున్నాయా? నాకేం వెర్రి లేదొరేయ్!నేనో మాట అన్నానంటే ఎంతో జ్ఞానంతో, అను

జ్యోతి నిలిచిపోయిందని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నట్లుగా మాకు వార్తలందాయి. ఇవి పుట్టి పుకార్లు. ఇన్నేళ్ళుగా వస్తున్న 'జ్యోతి' ఆగిపోవటం ఉండదు.

కొంతమంది 'జ్యోతి' ప్రతినిధుల మని చెప్పుకుంటూ ఏజెంట్ల దగ్గర సొమ్ము వసూలు చేస్తున్నట్లుగాకూడా మాకు ఫిర్యాదులు వచ్చాయి. మాకు ప్రతినిధులెవరూ లేరు. ఏజెంట్లు నేరుగా "జ్యోతి, మద్రాసు-17 కే డబ్బు మనియార్డరు ద్వారా గాని, డ్రాఫ్టు ద్వారా గాని పంపవలసిందిగా కోరుచున్నాం.

—జనరల్ మేనేజర్,

జ్యోతి, మద్రాసు-17

శివంతో అన్నాననుకో! దీనికి సుప్రీమ్ కోర్టులో కూడా అప్పీల్లేదు

ఈ మాటే నా పెద్ద కొడుకు పెళ్ళాంతో ముప్ఫయిమార్లు చెప్పాను దాన్నటాఅంతా 'కారేజీ తెచ్చుకుంటున్నారేమని అడిగేరట 'మా అత్తగారే మ్మమల్ని ఎడబెట్టిందని' ఈ జాణ చెప్పుకొచ్చిందిట! తాము చేసిన తప్పిదం కాక-నా పైనే నిభం పెట్టే రొరేయ్! నేను పిల్లలికి ఎన్నేళ్ళు వొచ్చినా పెళ్ళిళ్ళు చెయ్యకపోతే వాళ్ళు చేసుకోకేం జేస్తారని అడిగేరు మొగుడూ పెళ్ళాం కల్సి! ఎంత మాటన్నారో విన్నావా! పైగా వూరంతా అనుకుంటున్నారట ఆ మాటే' బావుందా? నేను ప్రతీ విషయంలోనూనూ ఖరాఖండీగా వుంటానని వెధవాయి లంద రికీ దొబ్బు తెగులు! అంతకంటె మరేం లేదు నా హోదా నేను నిలుపుకోవద్దూ! పదివేలకి ఒక్క పైసా తక్కువ కట్నం అయితే కుదరదన్నాను, సంబంధాలొస్తే' ఎంతేసి డబ్బుపోసి చదువులు చెప్పించేను ఒక్కొకరికీ' ఇంతకూ ఈ డబ్బంతా నేనేం కట్టుకుపోతానా? హోదా, ప్రతిష్ఠా నిలుపు కుందికె కదా ఈ తాపత్రయం, అంతాను' ఒ దెవ యా బోధపరుచుకోరేం' లదే నావిచారం, రా, రాఘవుడూ'

ఏంవిరా, వెళ్ళిపోతా నంటున్నావు?అక లేస్తోందేమిటి' పైమెంతయింది, చూడు! ఒంటిగంటే కదట్రా నాకు ఈ టయింకీ తినడం అలవాటు ఇవాళ కొంచెం ఆలీసెం అయింది ఇదిగో అన్నం అయిపో వచ్చింది కరివేపాకు పచ్చడిచేసి, చారు పెడతాను ఏవిటో! వెధవ కూరలు-చుక్క ల్నంటుతున్నాయనుకో, వాటి ధరలు!! అయినా డబ్బిచ్చి ప్రతీదీ ఎంతగని కొన గలం? తోట కూర కోశాను అదేం? వెళ్ళిపోతున్నావా? ఏంవిటో! వుండ మంటే వుండనంటున్నావు' వూళ్ళో పనుందా? అట్నించి రైలెక్కేస్తావా' పోన్లే! అమ్మని అందర్నీ అడిగేనన్చెప్పు! నేనిలా వున్నా నని చెప్పు' ఏంవిటో' ఇంత మజ్జిగన్నం అయినా తినకండా పోతున్నావు! ఎవరింటికి వొచ్చినా నా గొడవతోనే సరి' నిన్న సాయంత్రం జగన్నాధం వొచ్చి-అందికే గాబోలంటున్నాడు——"దొడ్డమ్మా! కధకి మేటరెక్కడా దొరక్క ఛస్తున్నాను. చెబుదూ? నీ దగ్గర బోల్డు కధలుంటాయీ అని' భడవకి నా గొడవ రాయాలని వుద్దేశం కాబోలు' నేను కనిపెట్టలేనా' రాసుకోరా, అబ్బాయ్' నా గొడవేరాసుకో'' లంటె లంత మొహం చేసుకు వెళ్ళాడు ఆనందంగా అదిగో' వెధవ కాకివొచ్చి మూతలు లాగిస్తున్నట్టుంది పచ్చడికి పోపు వెయ్యాలి, ఇంట్లోకెళ్ళి తలు పేసు కోకపోతే ఎవడేనా దూరతాడు అ యింతా